విద్యాశాఖ మంత్రిని నియమించాలి

సమావేశంలో మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకుడు

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 12: రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని నియమించడంతోపాటు బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా బాధ్యులు నామాల ఆజాద్, కర్క గణేశ్, ఎల్.అనిల్ డిమాండ్ చేశారు. నగరంలోని కోటగల్లీలో ఉన్న ఎన్ఆర్ భవన్‌లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. విశ్వ విద్యాలయాల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని, అమెరికాలో భారత పౌరులపై అధ్యక్షుడు ట్రంప్ చర్యలను ఖండించాలన్నారు. 5, 8వ తరగతులకు డిటెన్షన్ విధానం రద్దు చేయాలని కోరారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా పనిచేయాలన్నారు. సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు మమత, నాగేశ్, నసీర్, సృజన్, సునీల్, అరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

ప్రమాణ స్వీకారం చేస్తున్న గౌతమి

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 12: జేసీఐ ఆధ్వర్యంలో 25ఏండ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని జేసీఐ ఇండియా 12వ జోన్ అధ్యక్షుడు వి.చతుర్వేది అన్నారు. జేసీఐ ఇందూరు నూతన అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పెందోటి గౌతమి ప్రమాణ స్వీకారోత్సవాన్ని మంగళవారం రాత్రి నగరంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. జేసీఐ సేవలను మరింత విస్తరించాలన్నారు. తహసీల్దార్ ఎల్.వీర్‌సింగ్, జేసీఐ ఇండియా నేషనల్ డైరెక్టర్ బి.కిరణ్, జోన్ వైస్‌ప్రెసిడెంట్ దిలీప్, విజయానంద్, వీరబ్రహ్మం, శ్రీనివాస్, పద్మ శ్రీనివాస్, గోవర్ధన్, చంద్రశేఖర్, కిశోర్, సోని, పూర్ణచందర్, శ్రీహరి, యాదేశ్, చంద్రశేఖర్, మనోజ్‌కుమార్, వెంకటరమణాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, నయన్, గంగాదాస్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

జేఈఈలో అర్హత సాధించిన విద్యార్థినికి అభినందన

భవానీకృపను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

రుద్రూర్, ఫిబ్రవరి 12: మండలంలోని అంబం గ్రామ శివారులో ఉన్న ఆదర్శ పాఠశాల విద్యార్థిని జేఈఈ పరీక్షా ఫలితాల్లో అర్హత సాధించిందని ప్రిన్సిపాల్ సతీశ్ బుధవారం తెలిపారు. పాఠశాలలో ఎంపీసీ సెకండియర్ చదువుతున్న భవానీ కృప 76.16 పర్సంటైల్ సాధించిందన్నారు. దీంతో ఆమెను ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు అభినందించారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower: Jitendra S/o Jag nevas, Age 30 yrs, occ. Business, R/o H.No.13-61, Mamidipally, Armoor town and Mandal,** Nizamabad (Dist) on mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property . Hence this notice

SCHEDULE OF PROPERTY

The Layout Plot No.(25) Lies In Survey No. (133/ఉB, 133/ఉB, 132/A, 133/ఉ, 133/ఉ) In (16th Block) T.L.P No. 06/2019/ DTCPO/ NZB, C.No. 63/2019 /DTCPO /NZB, Ref.Lr.No.Nill Dated; 30.07.2019 of P.S. Morthad, In Situated At: Morthad, Vil &Mandal, Dist: Nizamabad, Within The Limits Of Regn -Sub-Dist: Bheemgal, Regn-Dist: Nizamabad. Grama Sachivalayam: Morthad M.P.P: Morthad Z.P.P. NIZAMABAD. Admeasuring Total Site Area;=(50'-0"X33'-0")=(1650.00) Sq.Ft Or (183.33) SqYds-Or-(153.28) Sq.Mtrs.

BOUNDED BY: NORTH: Open Plot No. 26,SOUTH: Open Plot No. 24,EAST: Open Plot No. 19,WEST: Prop 33'-0" Wide Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

నాణ్యమైన భోజనం అందించాలి

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి12: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని మున్సిపల్ కమిషనర్ రాజు సిబ్బందికి సూచించారు. పట్టణంలోని జెండా గల్లీలో ఉన్న ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో సాయన్న

జడ్పీ సీఈవో సాయన్న

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 12: త్వరలో జరుగబోయే ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని జడ్పీ సీఈవో సాయన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన డివిజన్ స్థాయి మండల, జడ్పీ ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ఆర్వోలు, ఏఆర్వోలు సిద్ధం కావాలన్నారు. సమావేశంలో జడ్పీ, ఎంపీటీసీ ఆర్వోలు, ఏఆర్వోలు, మాస్టర్ ట్రైనర్లు ఎం.నరేందర్, డి.చంద్రశేఖర్, శ్రీధర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగ పరీక్షా కేంద్రాల తనిఖీ

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 12: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో రెండో దఫా ఇంటర్ ప్రాక్టికల్స్ కొనసాగుతున్నాయి. కాకతీయ, సత్య ఒకేషనల్, ఎస్సార్, ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీల్లోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ బుధవారం తనిఖీ చేశారు.జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజీయొద్దీన్ అస్లామ్, కనకమహాలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలోని మరో 10 కేంద్రాలను తనిఖీ చేశారు. గురువారం నుంచి మూడో దఫా స్పెల్, ప్రయోగ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రంలో కెమెరాలకు జియో ట్యాగింగ్ పరిశీలించామని, కెమెరాలు ఆగిపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించామని ఆయన తెలిపారు.

ఆపద మిత్ర వలంటీర్లకు శిక్షణ

కంఠేశ్వర్, ఫిబ్రవరి 12: విపత్తులు సంభవించిన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా ఆదప మిత్ర వలంటీర్లకు వివిధ అంశాల్లో అందిస్తున్న శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నది. సుశిక్షితులైన ఎన్‌డీఆర్‌ఎఫ్ అగ్నిమాపక, మత్స్యశాఖ అధికారులతోపాటు మాస్టర్ ట్రైనర్ల ద్వారా విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనే అంశాలపై శిక్షణ ఇస్తుండగా వారు ఉత్సాహం గా, ఉల్లాసంగా పాల్గొంటున్నారు. జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద రఘునాథ చెరువులో బుధవారం వరదలు, నీటి ప్రమాద ఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన సహాయక చర్యలపై ఆపద మిత్రలకు ప్రయోగాత్మక శిక్షణ ద్వారా అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రెస్క్యూ బోట్‌ను ఎలా నడపాలి, రెస్క్యూ రోప్, రెస్క్యూ ట్యూబ్, రెస్క్యూ గార్డ్, ఫ్లోటర్ తదితర వాటిని ఎలా వినియోగించాలనే అంశాలను హైదరాబాద్‌లోని మణికొండ నోబుల్ లైఫ్ సేవింగ్ సొసైటీకి చెందిన మాస్టర్ ట్రైనర్లు మహేశ్, వినోద్, అనితా పటేల్ స్వయంగా చేసి చూపించారు. అగ్నిప్రమాదాలు, భూకంపాలు, వరదలు, నీటి ప్రమాదాలు, భారీ జనసందోహం సమయాల్లో తొక్కిసలాట నివారణ, అత్యవసర పరిస్థితుల్లో అందించాల్సిన సేవలు తదితర అంశాలపై మూడు దశల్లో 22 రోజుల పాటు ఆదప మిత్రలకు శిక్షణనందించడం జరుగుతోందన్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి పది వేల విలువ చేసే విపత్తు సహాయ పరికరాలు అందించడంతో పాటు గుర్తింపు కార్డులు, బీమా సదుపాయాన్ని వర్తింపజేస్తామన్నా రు. ఈనెల 22 వరకు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. జిల్లా అగ్నిమాపక శాఖాధికారి పరమేశ్వర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ విక్రమ్, కలెక్టరేట్‌లోని విపత్తుల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాస్‌రావు శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 12: జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని తొర్లికొండ జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన శ్రీవర్షిణి ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గంగామోహన్ బుధవారం తెలిపారు. ఈనెల 13 నుంచి 16 వరకు మహారాష్ట్రలోని శంభాజీనగర్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీల్లో ఆమె రాష్ట్రం తరపున పాల్గొంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిని హెచ్ఎం, ఎంఈవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడాకారిణికి అభినందన

భీమ్‌గల్, ఫిబ్రవరి 12: జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన మండలంలోని ముచ్కూర్‌కు చెందిన కాకర్ల నిహారికను బుధవారం జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ సిబ్బంది, వీడీసీ సభ్యులు సన్మానించారు. ఈనెల 13 నుంచి 16 వరకు మహారాష్ట్రలోని శంబాజీ నగర్‌లో నిర్వహించనున్న 68వ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సుజాత తెలిపారు. తమ గ్రామానికి చెందిన విద్యార్థిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడంపై పలువురు గ్రామస్తులు అభినందించారు. క్రీడాకారిణికి గ్రామానికి చెందిన అంతాగౌడ్, డిష్ గంగాధర్, బాలయ్య, ప్రసాద్ ఆర్థిక సాయం అందజేశారు.

శ్రీవర్షిణిని అభినందిస్తున్న ఎంఈవో శ్రీనివాస్

క్రీడాకారిణికి నిహారికకు ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామస్తులు

వేధింపులు తాళ లేక వివాహిత ఆత్మహత్య

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 12: వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన నగరంలో చోటుచేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి. మెట్‌పల్లికి చెందిన ముక్కా రేణుక - కొమురయ్య దంపతుల కూతురు నందిని అలియాస్ రష్మిత(29) వివాహం నిజామాబాద్ నగరంలోని గంగాస్థాన్ ఫేజ్-1లో నివసించే సూర్య బాబుతో గత ఏడాది డిసెంబర్ 26న జరిగింది. వివాహం జరిగిన కొద్ది రోజుల నుంచే భర్త ఆమెను వేధించడం ప్రారంభించాడు. దీంతో మనస్తాపం చెందిన రష్మిత ఈనెల 11వ తేదీన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

మొరం తరలిస్తున్న టిప్పర్ సీజ్

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 12: అనుమతి లేకుండా మొరం తరలిస్తున్న టిప్పర్‌ను సీజ్ చేసినట్లు ఐడీ టౌన్ ఎస్సై గంగాధర్ బుధవారం తెలిపారు. టిప్పర్ డ్రైవర్ ఎత్తరి చిన్నకొండయ్య, యజమాని బొల్లం నర్సయ్యను అదుపులోకి తీసుకున్నామని అన్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. అలాగే గతంలో నేరాలకు పాల్పడిన మక్కల నాగారానికి చెందిన మక్కల గోపాల్, దండ్ల సాయికుమార్, మల్లారం గ్రామానికి చెందిన మక్కల గోపాల్, బొల్లం నర్సయ్యను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు.

చోరీకి పాల్పడిన నిందితుడి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 12: నగరంలోని ఆరో టౌన్ ఏరియాలో తాళం వేసిన ఇంట్లో ఈనెల 7వ తేదీన చోరీకి పాల్పడిన నిందితుడిని బుధవారం అరెస్టు చేసినట్లు సౌత్ రూరల్ సీఐ సురేశ్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఆయన విలేకరులకు వెల్లడించారు. అర్సపల్లి చౌరస్తా వద్ద ఆరో టౌన్ ఎస్సై వెంకట్‌రావు సిబ్బందితో కలిసి బుధవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో నంబర్ ప్లేట్ లేని స్కూటీని ఆపి డిక్కీ తెరిచి చూశా రు. అందులోని ఓ సంచిలో బంగారు ఆభరణాలు ఉండడంతో ఆటోనగర్‌కు వాహనదారుడు అత్ఫాబ్ షేక్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. తాను ఆటోనగర్‌లో చోరీ చేసినట్లు పోలీసులతో తెలిపాడు. నిందితుడి నుంచి తొమ్మిదిన్నర తులాల బంగారు నగలు, రూ.15వేల నగదు, సెల్‌ఫోన్, స్కూటీ స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. కేసును ఛేదించిన ఎస్సై వెంకట్‌రావుతోపాటు సిబ్బందిని ఆయన అభినందించారు.

కొనసాగుతున్న పంటల నమోదు సర్వే

సర్వే చేస్తున్న వ్యవసాయాధికారులు

కోటగిరి, ఫిబ్రవరి 12: మండల వ్యాప్తంగా రైతులు యాసంగిలో సాగుచేస్తున్న పంటల వివరాల నమోదు కొనసాగుతున్నది. అన్ని గ్రామాల్లో ఏఈవోలు క్షేత్ర స్థాయికి వెళ్లి పంటల వివరాలు నమోదు చేస్తున్నారని ఏవో రాజు బుధవారం తెలిపారు. పూర్తి వివరాలు ఫొటోతో సహా వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నారన్నారు. ఏఈవోలు సతీశ్, గౌస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ మండలంలోని కల్దుర్కిలో వీరభద్ర స్వామి జాతర సందర్భంగా బుధవారం నిర్వహించిన కుస్తీపోటీలు అందరినీ అలరించాయి. మల్లయోధులు తరలివచ్చి కుస్తీపోటీల్లో తలబడ్డారు. గెలుపొందిన వారికి నగదు బహుమతి అందజేశారు. ఈ కుస్తీపోటీలను తిలకించడానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

- బోధన్ రూరల్, ఫిబ్రవరి 12

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Borrower: Bhumeni Ramesh S/o Chinna Rajanna, age 44 yrs, occ. Business, R/o H.No. 3-42, Mamidipally, Armoor town and Mandal,** Nizamabad (Dist) on mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF PROPERTY

Layout Plot No. 8(Part) in Survey Nos. 276/EE, 276/U, 276/ UU, 276/AA, 277/U, 277/UU, 277/□, 277/□□, 277/AA, 278/E, 278/A, 278/AA, 278/U/1, 278/U/2, 279/A, 279/AA, 279/U, 279/E/2, in T.L.P. No.69/2021/H,C.NO.1657/2020/H,Dated: 20-03-2021 measuring total site area 42'-0" x 29-0" = 1215.00. Sq.fts or 135.00 Square yards or 112.87.Sq.mts, situated at Mamidipally village of Armoor Municipality, Armoor Mandal, District: Nizamabad Zilla Parishad Nizamabad, Registration District, Nizamabad and Registration Sub-District: ARMOOR

AS BOUNDED BY: NORTH: Plot Of Others, SOUTH: 40-0" Wide Road, EAST: Plot No.8(Part),WEST: Plot Of Others

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

పీఆర్సీ, డీఏలను విడుదల చేయాలి

భీమ్‌గల్, ఫిబ్రవరి 12: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పెండింగ్ పీఆర్సీ, డీఏలను వెంటనే విడుదల చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు జాన్ విల్సన్, కార్యదర్శి గట్టు ఈశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను, పెండింగ్ బిల్లులను, విద్యారంగంలో పెరుకుపోతున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన ప్రయోజనాలను ఇవ్వడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తున్నదని అన్నారు. వారికి రావాల్సిన డబ్బులు సకాలంలో రాకపోవడంతో అనారోగ్యంతో ఉన్న వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

సంత్ రవిదాస్ మహరాజ్‌కు నివాళి

బోధన్‌లో రవిదాస్ జయంతి నిర్వహిస్తున్న మోచీ సంఘం ప్రతినిధులు, సభ్యులు

బోధన్, ఫిబ్రవరి 12: బోధన్‌లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం సంత్ రవిదాస్ మహరాజ్ 648వ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పట్టణ మోచీ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం అధ్యక్షుడు కొండ్లెపు సాయిలు మాట్లాడుతూ.. హిందూ సమాజంలో కులం పేరుతో అసమానతలు, అంటరానితనం తీవ్రంగా ఉన్న రోజుల్లో తన భక్తి గీతాలు, సాహిత్యం ద్వారా ఎవరినైనా ప్రశ్నించవచ్చనే ధైర్యాన్ని నింపిన గొప్ప మహనీయుడు రవిదాస్ అని కొనియాడారు. రాకాసీపేట్‌లోని మోచీ సంఘం వద్ద సంత్ రవిదాస్ మహరాజ్ నిర్వహించారు. కార్యక్రమంలో మోచీ సంఘం ప్రధాన కార్యదర్శి వోటార్కర్ వివేక్, ఉపాధ్యక్షుడు వోటార్కర్ పవన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు. మోచీ కులస్తుల ఆరాధ్య దైవం సంత్ రవిదాస్ జయంతిని ముప్కాల్‌లో మోచీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు ఓటర్‌కర్ రమేశ్, సంఘ నాయకులు పోశెట్టి, కిరణ్ కుమార్, గంగారాం, దిలీప్, ప్రవీణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును ఏర్పాటు చేయాలి

శక్కర్‌నగర్, ఫిబ్రవరి 12: బోధన్ పట్టణ శివారులోని ఈత వనానికి వెళ్లే రహదారి కబ్జాలకు గురైందని, అధికారులు విచారణ చేపట్టి న్యాయం చేయాలంటూ గీత కార్మిక సంఘం నాయకులు, ఆసంఘాల కుటుంబీకులు బుధవారం బోధన్ తహసీల్దార్ విఠల్‌కు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ గంగాధర్ మాట్లాడుతూ బోధన్ పసుపువాగు ప్రాంతంలో 594 సర్వే నంబరులో 8.06 ఎకరాల్లో ఈతవనం ఉందన్నారు. అందులోకి వెళ్లేందుకు బెల్లాల్ చెరువు పెద్ద కాలువ నుంచి చిన్న రోడ్డు ఉండేదని అన్నారు. కాలక్రమేణా దారి ఆక్రమణకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయా గౌడ్, రాజేందర్ గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, కమలమ్మ, లక్ష్మి, శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి

రెంజల్, ఫిబ్రవరి 12: జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అందజేసే న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి సూచించారు. బుధవారం మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమక్షేత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆమె సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మార్చి 8న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఆస్తి, భూ తగాదాలు, చెక్ బౌన్స్ తదితర కేసులుంటే పరిష్కరించుకోవచ్చునని అన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ల అప్పగింత

శక్కర్‌నగర్, ఫిబ్రవరి 12: బోధన్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో చోరీకి గురైన ఫోన్లను పట్టణ పోలీసులు రికవరీ చేశారు. తమ ఫోన్లు చోరీకి గురైనట్లు పలువురు ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 10 ఫోన్ల ఆచూకీ తెలుసుకొని రికవరీ చేశారు. వాటిని బుధవారం బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకట నారాయణ, సిబ్బంది బాధితులకు అప్పగించారు.

పాఠశాలకు వంటపాత్రల వితరణ

వంటపాత్రలను అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

మోర్తాడ్, ఫిబ్రవరి 12: కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం కోసం రూ.20వేల విలువైన వంట పాత్రలను పదో తరగతి 1998-99 బ్యాచ్ విద్యార్థులు బుధవారం హెచ్ఎం ఆంధ్రయ్యకు అందజేశారు. హెచ్ఎం మాట్లాడుతూ... పూర్వవిద్యార్థులను అభినందించారు. పూర్వ విద్యార్థులు మహేశ్‌గౌడ్, రామకృష్ణ, స్వామి, పూర్ణచందర్, నరేశ్, సత్యనారాయణ వంట పాత్రలను కొనుగోలు చేసి ఇచ్చారని హెచ్ఎం తెలిపారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ కొమ్ముల రాజేందర్‌రెడ్డిపాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** భారత ప్రభుత్వ రంగ సంస్థ | **అయిలాపూర్ శాఖ (03012)** మెయిన్‌రోడ్, అయిలాపూర్, నందిపేట్ మండలం, నిజామాబాద్, తెలంగాణ-503246

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** పాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

రుణగ్రహీత పేరు మరియు చిరునామా: 1) శ్రీ షేక్ మహబూబ్ (రుణగ్రహీత), తండ్రి షేక్ దస్తగిరి, ఇం.నం.4-62/67/1, అయిలాపూర్, నందిపేట్ మండలం, నిజామాబాద్ జిల్లా - 503246. **2) శ్రీ సాకలి చంద్రయ్య (హామీదారు), తండ్రి సాకలి వెంకయ్య,** ఇం.నెం.4-62/60, అయిలాపూర్, పాత గ్రామం, నందిపేట్ మండలం, నిజామాబాద్ జిల్లా - 503246.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించి రాబట్టుకొను సెక్యూర్డ్ రుణం: రూ. 8.87.011.66/- + 01-02-2025 నుండి వడ్డీ + లీగల్ మరియు ఇతర చార్జీలు.

విక్రయించబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్ రూరల్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, అయిలాపూర్ గ్రామం యొక్క గ్రామ పంచాయతీ పరిధిలో నిజామాబాద్ జిల్లా, నందిపేట్ మండలం, అయిలాపూర్ గ్రామం వద్ద గల 189.96 చ.మీటర్లకు సమానమైన 227.20 చ.గజాల విస్తీర్ణం, GP ఇం.నెం. 4-62/77 కలిగిన నివాస ఇల్లు మొత్తం. **సరిహద్దులు:** ఉత్తరం: GP రోడ్, దక్షిణం: మధడం గంగాధర్ ఇల్లు, తూర్పు: కస్స గంగాధర్ ఇల్లు, పడమర: GP రోడ్.

పైన తెలిపిన ఆస్తి **శ్రీ షేక్ మహబూబ్ తండ్రి షేక్ దస్తగిరికి చెందినది.** ఇది ఫ్రీహోల్డ్ ప్రాపర్టీ.

రిజర్వు ధర: రూ. 12.45,000/- బయానా: రూ. 1,24,500/- బిడ్ ఇంక్రిమెంట్: రూ. 20,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 28-02-2025న మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో). ఇ-వేలం వెబ్‌సైట్ : https://baanknet.com

బయానా డాబులు కొరకు ఆఖరి తేది ఇ-వేలం సమయం ముగింపులోగా బయానాను డిపాజిట్ చేయవలెను మరియు ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను. ఏదేని సాంకేతిక సమస్యలను నివారించుటకు ముందుగానే ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని మ్యాప్/లింక్ చేయవలెను. మొబైల్ నం. మరియు చెల్లుబాటుగ ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి **https://baanknet.com**లో రిజిస్టర్ అవ్వండి. రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడింగ్ రూల్స్ కొరకు **https://baanknet.com** యొక్క హోం పేజ్‌లో ఏర్పాటు చేసిన బయ్యర్ మ్యానువల్